# సర్వతోభద్రచక్రప్రకరణము

©

రచయిత

## పి.ఎం. గోపాలాచారి


శ్రీమహాగణపతి జ్యోతిర్విద్యాపరిశోధనాసంస్థ

నెల్లూరు

**8008090190::9246426035**

Sumukha7777@gmail.com

# సర్వతోభద్రచక్రోద్ధారము

కదాచిత్పార్వతీనాథం పార్వతీ భక్తవత్సలా
నత్వా లోకోపకారాయ పప్రచ్ఛ వినయాన్వితా

దేవదేవ జగన్నాథ భక్తాభీష్ట ప్రదాయక
కాలత్రయఫలజ్ఞానం సంక్షేపేణ శుభా శుభే

శక్యతే తత్కథం జ్ఞాతుం నృణా మత్యంత లాఘవాత్
తచ్ఛ్రుత్వా దేవదేవేశః ప్రోవాచ పరమ ద్భుతం

సర్వతోభద్రచక్రాఖ్యం శృణు దేవి వరాననే
ఇదానీం సంప్రవక్ష్యామి చక్రం త్రైలోక్యదీపకం

విఖ్యాతం సర్వతో భద్రం సద్య, ప్రత్యయకారకం
ఇదం చక్రం ద్విధా ప్రోక్తం ఖండం చా ఖండ సంజ్ఞికం
చతుష్షష్ట్యాత్మకం ఖండ మేకాశీతి మఖండకం

చరాచరాత్మకం చైత జ్జగద స్మిన్ ప్రతిష్ఠితం
సమ్యగ్ జ్ఞాత్వా ఫలం బ్రూయాన్నిశ్శంకం దైవవి త్సదా

ఒకనాడు పార్వతీదేవి శంకరుని ఇలా ప్రార్థించింది. "నాథా, త్రికాల ఫలాన్ని తెలుసుకోడానికి సులువైన మార్గమేదైనా ఉంటే తెలియజెప్పి లోకోపకారం చేయవలసింది. అది చాల సంక్షేపంగా,

సులువుగా ఉండాలి. జరుగబోయే శుభ అశుభ ఫలితాల్ని ఖచ్చితంగా తెలిపేదిగా ఉండాలి. దేవి ప్రార్థనను మన్నించి దయాళువైన శంకరుడు పరమాద్భుతమైన సర్వజనోపకారకమైన సర్వతో భద్రచక్రమనే సాధనాన్ని ఈ క్రిందివిధంగా అనుగ్రహించినాడు.
దేవీ, త్రిలోక, త్రికాల జ్ఞానదీపం వంటి ఈ సర్వతోభద్ర చక్రాన్ని గురించి విను. ఇది భవిష్యత్ ఫలజ్ఞానానికి పూర్తిగా నమ్మదగినది. ఇది 64 కోష్ఠములు కలది ఖండమని, 81 కోష్ఠములు కలది అఖండకమని పిలువబడుతుంది. దీనిని బాగా అభ్యసించిన ఏ దైవజ్ఞునికైనా సులువుగా చరాచరా త్మక మైన ఈ జగత్తులోని అన్ని విషయాలకు సంబంధించిన ఫలితాలను చెప్ప వీలవుతుంది.

## శుభగ్రహా స్సిత జ్ఞే జ్యా: పాపా మందార భాస్కరా:
## బుధ పాపయుత: పాప: క్షీణచంద్రస్తు థైవ చ

శుక్రుడు, గురువు, బుధుడు శుభగ్రహాలు. రవి, కుజ, శనులు పాపులు. పాపులతో కూడిన బుధుడు పాపి.క్షీణ చంద్రుడు పాపి.

## సూర్యాదికాన్ గ్రహాన్ సర్వాన్ న్యసేత్త ద్రాశిబుక్షయో:
## వర్షాణి మాసా: పక్షాశ్చ క్షణతాత్కాలిక గ్రహా:

కాలగమనాన్ననుసరించి ఏ ఏ గ్రహాలు ఏ ఏ రాశి నక్షత్రలపాదాల్లో ఉంటాయో అప్పటప్పటికి వ్రాసుకొంటూ ఉండాలి.

# ఉపగ్రహలక్షణము

సూర్యాది పంచమం రుక్షం విజ్ఞేయం విద్యుతోన్మృఖం

సప్తమం భూమికంపం చ అష్టమం శూల ముచ్యతే

దశమం శని విజ్ఞేయం నిర్ఘాత స్తు చతుదశ

దండ: పంచదశ శ్చైవ కేతు రష్టాదశ స్మృత:

ఏకోనవింశతి శ్చోల్కా ద్వావింశం కంప ముచ్యతే

వజ్రం త్రివింశతి శ్చైవ సన్నిపాత మనంతరం

పరివేషం తత: పశ్చాద్ద్వా దశైతే ఉపగ్రహా:

ఉపగ్రహములను వివరించుచున్నాడు.
సూర్యుడున్న నక్షత్రం నుండి జన్మ నక్షత్రం వరకు లెక్క గట్టగా ఐదవది విద్యు న్ముఖమని పిలువబడుతుంది.

ఏడవది భూమికంపము.

ఎనిమిదవది శూలము.

పదవది శని.

## ఉపగ్రహఫలము

విద్యున్ముఖే చ పతనం భూకంపం కంపనం భవేత్

శూలే తు రక్త పాత స్స్యా చ్ఛనౌ గర్వవినాశనం

నిర్ఘాతే విషసంప్రాప్తి ర్దండే మృత్యుభయప్రద:

కేతౌ తు విషసంప్రాప్తి రుల్కా పాతో భయప్రద:

కంపే శీతజ్వర ప్రాప్తి ర్వజ్రే శస్త్రభయప్రద:

సన్నిపాతే జ్వరం ఘోరపరివేషేష్విగ్రహ:

ఉపగ్రహఫలాన్యేవం జానీయా ద్గోచరే సదా

ఎవని జన్మనక్షత్రమైనా పైచెప్పిన ఉపగ్రహాల స్థానంలో ఉంటే పతనాది ఫలితాలు అనుభూతిలోనికి వస్తాయి

సూర్యుడున్న నక్షత్రం నుండి జన్మనక్షత్రం విద్యున్ముఖ మైతే పడటం అనే ఫలితం ఉంటుంది.

భూకంపం అయితే వణుకు,
శూలం ఐతే రక్తపాతం,
శని ఐతే గర్వ నాశము,
నిర్ఘాతమైతే శరీరంలో విష సంప్రాప్తి,
దండమైతే  మృత్యు భయం,

## లత్తా ఫలం

ఋక్షం ద్వాదశ ముష్ణరశ్మి రవనీ సూను స్తృతీయం గురు
షష్టం చాష్టమ మర్కజ స్తు పురతో హంతిస్ఫుటం లత్తయా
పశ్చా త్సప్తమ మిందు జన్మ నవమం రాహు స్సిత: పంచమం
ద్వావింశం పరిపూర్ణమూర్తి రుడుప స్సంతాడయ న్నేతరే

సూర్యుడున్న నక్షత్రానికి ముందున్న 12 వ నక్షత్రం రవిలత్తకు గురి అవుతుంది.

కజునకు ముందు మూడవనక్షత్రం కుజ లత్త.

గురువున్న నక్షత్రానికి ముందు ఆరవ నక్షత్రం గురులత్త.

శనియున్న నక్షత్రానికి ముందు ఎనిమిదవది శని లత్త.

బుధునకు వెనుక ఉన్న ఏడవ నక్షత్రం బుధలత్త.

రాహువునకు వెనుక తొమ్మిదవది రాహులత్త.

శుక్రునకు వెనుక ఐదవది శుక్రలత్త.

చంద్రునకు వెనుక ఇరవైరెండవది చంద్రలత్త.

## పక్షగ్రహవేధలు

ఆద్యత్రిపంచరవిషోడశ శైలచంద్ర
షణ్నేత్రయోగ కరశైలకరా: ప్రయుక్తా:
భానుర్భృగుక్షితిసుతోపిచ కేతురాహు
ర్జీవశ్శనీందుబుధపక్షగ్రహాభవంతి

రవి ఉన్న నక్షత్రం రవి వేధ.

రవి ఉన్న నక్షత్రం నుండి మూడవ నక్షత్రం శుక్రవేధ.

ఐదవ నక్షత్రం కుజవేధ.

12 వ నక్షత్రం కేతువేధ.

16వ నక్షత్రం రాహు వేధ.

17 వ నక్షత్రం గురువేధ.

19 వది శని వేధ.

20 వది చంద్రవేధ, 27 వది బుధవేధ అవుతుంది.

జన్మ నక్షత్రం ఏ గ్రహవేధకు గురి అవుతుందో ఆ గ్రహ వేధాఫలితాలు అనుభూతికి వస్తాయి. దీనిని పక్షవేధ అంటారు.

## దృష్టివేధములు

**యస్మిన్ రుక్షే స్థిత: ఖేట: తత్ర వేధాత్రయం భవేత్**

**గ్రహదృష్టిప్రధానేన వామదక్షిణసమ్ముఖం**

**వక్రగే దక్షిణా దృష్టి ర్వామదృష్టిశ్చ శీఘ్రగే**

**మందగామీ తథా మధ్యే దృష్టిర్భా మాది పంచకే**

కుజాది తారాగ్రహాలు ఏ నక్షత్రలో ఉన్నా వామవేధ, దక్షిణవేధ, సమ్ముఖవేధ అనే మూడు వేధలను కలిగి ఉంటాయి.

రవిచంద్రులు వామవేధను కలిగినవారు.

వక్ర, అతివక్ర, కుటిల గతులలో నున్న గ్రహాలు దక్షిణవేధను,

మంద, మందతరసమ గమనం గల గ్రహాలు సమ్ముఖవేధను,

శీఘ్ర, అతి శీఘ్ర గమనంగల గ్రహాలు వామ వేధను ఇస్తాయి.

రాహుకేతువులు ఎప్పుడూ దక్షిణవైపునుండి వేధిస్తారు.

# కుజ వేధాక్రమము

భూసుతస్య విశేషస్తు జ్ఞాత్వా తత్రైవ బుద్ధిమాన్
దశమైకాదశే భౌమే దండ వేధో భవే త్తత:

అనువక్ర ఇతి ఖ్యాతో జాయతే కుటిలాగతి:
ద్వాదశ్యాం తు త్రయోదశ్యాం చతుర్ధశ్యాం విశేషత:

సూర్యాదిగణ్యతారాయాం వక్రో భవతి భూమిజ:
వక్రస్థే భూసుతే సూర్యే దక్షిణం పార్శ్వవేధత:

అష్టాదశే సప్తదశే స్థాన మేకోనవింశతి:
మహావక్ర ఇతి ఖ్యాత: సవ్యవేధో భవేత్తత:

ప్రథమే చ చతుర్యా ంతు వింశత్యాం చ తత: పర:
జాతిసంజ్ఞా ఇతి ప్రోక్తా మందో దక్షిణవేధత:

రవే ర్ద్వావింశతి: పంచషష్ఠే సప్తమసంజ్ఞి కే
అతిశీఘ్రగతి: జ్ఞేయా వామ వేధో భవే త్తత:

నవమే చ చతుర్వింశత స్త్రవింశతి భేదత:
కుజే శీఘ్రగతి ర్జ్ఞేయా వామవేధో భవే త్తదా

ద్వితీయే షోడశే చైవ పంచదశ్యాం విశేషత:
మందసంజ్ఞా కుజే ప్రోక్తా కర్ణ వేధో భవేత్తధా

# షడ్జన్మ నక్షత్ర వివేక:

జన్మభం జన్మనక్షత్రం దశమం కర్మ సంజ్ఞికం

సాంఘాతిక మితి ప్రోక్తం ఋక్షం షోడశ సంఖ్యయా

ఏకోనవింశదా ధానం త్రయోవింశ ద్వినాశనం

అష్టాదశం చ నక్షత్రం సాముదాయిక సంజ్ఞకం

జాతిర్దేశోభిషేకస్తు చతుర్భాను స్త్రయోదశం

పంచవింశం మానసం చ సప్తమం నైధనం స్మృతం

జన్మదినాన ఉన్న నక్షత్రాన్ని జన్మనక్షత్రమని, దానినుండి
4 వ నక్షత్రాన్ని జాతి అని,
7 వ నక్షత్రాన్ని నైధనమని,
10 వ నక్షత్రాన్ని కర్మ నక్షత్రమని,
12వ నక్షత్రాన్ని దేశమని,
13వ నక్షత్రాన్ని అభిషేకమని,
16వ నక్షత్రాన్ని సాంఘతికమని,
18వ నక్షత్రాన్ని సాముదాయికమని,
21వ నక్షత్రాన్ని ఆధానమని,
23వ నక్షత్రాన్ని వైనాశికమని,
25వ నక్షత్రాన్ని మానసమని, పిలుస్తారు.

**షడ్జన్మ నక్షత్రాల వేధవల్ల కలిగే ఫలితాలను వివరిస్తున్నాడు.**

జన్మనక్షత్ర వేధ కలిగినపుడు మృత్యువు,

కర్మ నక్షత్ర వేధ వల్ల చాల కష్టాలు,

ఆధాన నక్షత్ర వేధ వల్ల దూరదేశగమనం,

వైనాశిక నక్షత్రవేధ వల్ల బంధువులతో విరోధము

సాముదాయ నక్షత్రవేధవల్ల అరిష్టము,

సాంధతికం వల్ల హాని,

నైధన నక్షత్రానికి ఏర్పడిన వేధ వల్ల ఋణబాధ లేదా కొన్ని సమయాలలో మర
ణము,

జాతి నక్షత్రవేధ వలన కులనాశము,

దేశ నక్షత్ర వేధ వంశానికి కీడు,

అభిషేక నక్షత్ర వేధ కారణంగా మరణం, దగాయాలు తగలడం,
భార్య లేదా భర్త మృతి,

మానస వేధ వల్ల మనోవ్యథ, కలహము, కార్యహాని అనేవి ఫలితాలవుతాయి.

## గ్రహముల ప్రత్యేక వేధా ఫల విశేషములు

### రవి వేధా ఫలము

రవౌ జ్వరాగ్ని పీడాశ్చ వాతపైత్యాది విభ్రమః

అర్కవేధే మనస్తాపం రాజమంత్రీ విరోధకృత్

శిరశ్శూలం ప్రవాసం చ కార్యనాశం ధనక్షయం

పితృమాతృవిరోధం చ బహుధుఃఖం పశుక్షయం

ఇక ఒక్కొక్క గ్రహం వేధించే సమయంలో ఎలాంటి ఫలితానుభూతి ఉంటుందో వివరిస్తున్నాడు. రవి వేధించే సమయంలో జ్వరబాధ, అగ్ని బాధ, వాతపిత్తాదుల వల్ల ఒళ్లు తిరగడం, మనస్తాపము, అధికారులతో విరోధము, తలనొప్పి, ఇళ్లువదలి తిరగవలసి రావడం, కార్యభంగం, ధననాశము, తల్లిదండ్రులతో విరోధము, జీవికలో కష్టము, జంతువులకు కీడు అనే ఫలితాలు అనుభూతిలోనికి వస్తాయి.

### క్షీణచంద్ర వేధా ఫలము

చంద్రే మిశ్రఫలం పుంసాం యుద్ధే తత్ర మృతిం వినా

కార్యహాని ర్మనస్తాపం దేహక్షోభాదిరోగకృత్

## నక్షత్రములకు ప్రత్యేక గ్రహ దృష్టులు

అత:పరం ప్రవక్ష్యామి గ్రహదృష్టివశాత్ఫలం
గ్రహదృష్టివశా త్సర్వం రాశి మేకం ప్రకల్పయేత్

జ్యోతిషశాస్త్రంలో సాధారణంగా గ్రహాలకు నిర్ణీతరాశిదృష్టులున్నాయని మనకు తెలుసు. ఇచ్చట గ్రహాలకున్న నక్షత్ర దృష్టి పరిశీనకు తీసుకోబడుతుంది.

### రవిచంద్ర దృష్టి

మనుంపంచదశం స్వర్క్షా ద్వీక్ష్యతే ద్యుమణి స్సదా

తద్వచ్చంద్రో పి పూర్ణశ్చే చ్ఛుభోసౌ తనుభో న్యధా

రవి చంద్రులు తామున్న నక్షత్రం నుండి 14వ 15వ నక్షత్రాలను వీక్షిస్తారు, పూర్ణ చంద్రుడు శుభ ఫలితాలను, క్షీణ చంద్రుడు అశుభ ఫలితాలను ఇస్తాడు.

### శని దృష్టి

సౌరి స్త్వితర్క్ష మారభ్య త్రీణి పంచ త్రిపంచకం

ఏకోనవింశతి శ్చైవమీక్ష్యతే మందనాయక:

శని తానున్న నక్షత్రం నుండి 3వ 5వ 15వ 21వ నక్షత్రాలను వీక్షిస్తాడు.

## షడ్జన్మ నక్షత్రస్థితగ్రహఫలం

సాంఘాతికస్థో యది భూమిపుత్రో వైనాశికస్థో యది రాత్రినాథ:
అశ్వేన వా తచ్ఛకటేన పాతో వినాశనం యాతి నరస్య సమ్యక్

ఏ వ్యక్తి యైనా తన సాంఘాతిక నక్షత్రంలో కుజుడు, వైనాశిక నక్షత్రంపైన చంద్రుడు, సంచరించే కాలంలోజాగ్రత్తగా ఉండాలి. వాహనాలనుండి పడడం, వివిధాలైన నష్టాలు అనే చెడు ఫలితాలు అనుభవింప వలసి వస్తుంది.

వైనాశికస్థో యది భూమిపుత్ర స్సూర్యస్య సౌరే ర్నిధనం ప్రయాతి
వ్యాధే స్సకాశా న్మరణం నరస్య సంవత్సరాంతే మరణం చ నూనం

రవి, కుజ, శనులు వైనాశిక నక్షత్రంలో సంచరించేకాలంలో సాధారణ లేదా వ్యాధిరూప మరణం ప్రాప్తిస్తుంది. ఇది ఆ సంవత్సరకాలంలో జరుగవచ్చు. .

జన్మర్క్షగో యస్య నరస్య ఖేటో నిహన్యతే పంచవిధోక్తయా యత్
మాసేన మృత్యుం సముపైతి తస్య గర్గార్యముఖ్యా మునయో వదంతి

ఏ వ్యక్తియొక్క జన్మ నక్షత్రం పై ఐదు విధాలైన వేధలకు గురి ఐతే ఒక నెల లోగా మరణం ఏర్పడుతుందని గర్గాది మునులు తెలిపియున్నారు.

కర్మర్క్షగో వా ప్రదదాతి మృత్యు ర్మాసద్వయేన త్రిదినాదికేన
చతుష్పదాద్వా దశవాసరాణాం వర్గప్రపన్నస్య నరస్య తస్య

కర్మ నక్షత్రం అలా వేధింపబడితే రెండునెలల మూడురోజులలో, పశువులు లేదా వాహనాదులవలన పది రోజులలో సమస్యలు ఏర్పడతాయి.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sarvatobhadrachakra+Prakaranamu**

* * *